ప్రజాశక్తి
మంగళవారం 17 డిసెంబర్ 2024 | 5 | కర్నూలు





గోడపత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషు, అధికారులు

విద్యుత్ పొదుపుపై అవగాహన అవసరం

- కలెక్టర్ రంజిత్‌బాష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వాడకం పొదుపు పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా అందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు విద్యుత్ పొదుపు ఆవశ్యకత, సమర్థవంతంగా వినియోగించుకోవడంపై వివరించాలన్నారు. వినియోగదారులకు కరపత్రాలను పంపిణీ చేసి విద్యుత్ ఆదా గురించి అవగాహన కల్పించాలని సూచించారు.

నేడు రెండో దశ...

• డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నిక • ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం రెండో దశ ఎన్నికలు నిర్వహించనున్నారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు చేపట్టనున్నారు. అందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సాగునీటి సంఘాల ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే తొలి దశలో సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు పూర్తి చేశారు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ప్రాదేశిక నియోజకవర్గాలు (టిసి) సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో 384 సాగునీటి సంఘాలకు గాను 376 సంఘాలకు ఏకాభిప్రాయంతో (ఏకగ్రీవం) ఎన్నికలు జరిగాయి. నంద్యాల జిల్లాలో 8 సంఘాలకు ఎన్నికలు జరగలేదు. ఈ సంఘాలకు తిరిగి ఎన్నికలు నిర్వహిస్తారా వాయిదా వేస్తారా అనే అంశంపై స్పష్టత రాలేదు. సాగునీటి వినియోగదారుల సంఘాల(డబ్ల్యుయుఎ) ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో 3699 కుగాను 3597 ఏకగ్రీవం కాగా నంద్యాల జిల్లాలో 102 టిసిలకు ఎన్నికలు జరగలేదు. కర్నూలు జిల్లాలో 1212 టిసిలకు గాను 1212 ఏకగ్రీవమయ్యాయి. నంద్యాల జిల్లాలో 2487 టీసీలకుగాను 2385 ఏకగ్రీవమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో నీటిసంఘాల ఎన్నిక ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

రెండో దశ ఎన్నికలను మంగళవారం నిర్వహించనున్నారు. అందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ దశలో సాగు నీటి సంఘం (డబ్ల్యుయుఎ) అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ పాలకవర్గాన్ని ఎన్నుకోనున్నారు. కర్నూలు జిల్లాలో 10 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, నంద్యాల జిల్లాలో 25 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. వాటికి అధ్యక్షులను, ఉపాధ్యక్షులకు, సభ్యులను మంగళవారం ఎన్నుకోనున్నారు. కర్నూలు జిల్లాలో తుంగభద్ర ఎల్‌ఎల్‌సి కింద 1,51,134 ఎకరాల ఆయకట్టు ఉండగా 58 సాగునీటి సంఘాలు ఉండగా వాటికి సంబంధించి పది డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. నంద్యాల జిల్లాలో తెలుగు గంగ ప్రాజెక్టు కింద 18 మండలాల్లో స్థిరీకరించిన 1,31,079 ఎకరాలకు సంబంధించి 47 సాగునీటి వినియోగదారుల సంఘాలకు గాను ఎనిమిది డిస్ట్రిబ్యూటరీ కమిటీలున్నాయి. కెసి కెనాల్ కింద 18 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 1,51,592 ఎకరాలకు సంబంధించి 47 సాగునీటి వినియోగదారుల సంఘాలు ఉండగా వాటికి తొమ్మిది డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. ఎస్‌ఆర్‌బిసి 9 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 1,51,925 ఎకరాలకు సంబంధించి 50 సాగునీటి వినియోగదారుల సంఘాలు ఉండగా వాటికి ఎనిమిది డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. ఈ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు టిడిపి కూటమికి చెందిన వారే ఏకగ్రీవం కావడంతో డిస్ట్రిబ్యూటరీ కమిటీలను కూడా దాదాపుగా టిడిపి కూటమి వారే దక్కించుకోనున్నారు.

మూడో దశలో ప్రాజెక్టు కమిటీలకు...

మూడో దశలో ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు నిర్వహిస్తారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలోని అధ్యక్షులు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లను ఎన్నుకుంటాయి. ఈ ఎన్నికల్లో ఆయా ప్రాజెక్టుల ఇంజనీర్లతో పాటు తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, ఆర్‌డిఓ, సబ్ కలెక్టర్లు కీలక భూమిక పోషిస్తారు. ఎన్నికల నిర్వహణ జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో జరుగుతాయి. ప్రాజెక్టులు, కాల్వల నిర్వహణ ఈ కమిటీల ఆధ్వర్యంలోనే కొనసాగుతాయి. పూడికతీత, పంట కాలువల ఆధునీకరణ, ప్రధాన కాలువల మరమ్మతులు తదితర పనులు రైతుల భాగస్వామ్యంతో నిర్వహిస్తారు. ప్రభుత్వం ఇంకా మూడో దశ సాగునీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయలేదు.

విభిన్న ప్రతిభావంతులకు తగిన ఏర్పాట్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిజిఆర్‌ఎస్‌కు వచ్చే విభిన్న ప్రతిభావంతులు, అర్జీదారులు కూర్చునేందుకు, అర్జీలు రాసుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం విభిన్న ప్రతిభావంతులు, అర్జీదారులు సునయన ఆడిటోరియంలో కూర్చునేందుకు గల వీలును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ ముందు భాగాన్ని పరిశీలించి సుందరీకరణపై అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. విభిన్న ప్రతిభావంతులకు సునయన ఆడిటోరియం పక్కన ఒక ర్యాంప్, కలెక్టరేట్ ఎంట్రెన్స్ వద్ద ర్యాంప్‌ను ఏర్పాటు చేయాలని డిఆర్‌ఒను కలెక్టర్ ఆదేశించారు. వారం లోపు ర్యాంప్ పనులు పూర్తి చేసేలా చూడాలని , అదే విధంగా అర్జీదారులు కూర్చోవడానికి కుర్చీలు, ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కంప్యూటర్ ఆపరేటర్ల వద్దకు వెళ్లి అర్జీలు అన్నీ తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, సరైన ఆప్షన్‌ను ఎంచుకుని సక్రమంగా రిజిష్టర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా కలెక్టరేట్ ఎదురుగా జాతీయ చిహ్నం (నాలుగు సింహాల) గుర్తు చుట్టూ ఉన్న స్థలంలో పార్కింగ్ టైల్స్ ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బి ఎస్‌ఇని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా గతంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్‌ఒ సి.వెంకట నారాయణమ్మ, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ మహేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్‌ఐ నాయకులు

జిజిహెచ్‌లో సమస్యలు పరిష్కరించాలి

• డివైఎఫ్‌ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా


ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డివైఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు ప్రభుత్వ హాస్పిటల్ వద్ద డివైఎఫ్‌ఐ, ఐద్వా నగర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో డివైఎఫ్‌ఐ న్యూసిటీ ఉపాధ్యక్షులు సాయిఉదయ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నగేష్, రాఘవేంద్ర నగర కార్యదర్శి హుస్సేన్ బాష, ఐద్వా జిల్లా నాయకులు శ్యామల మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉన్న హాస్పిటల్ అని అన్నారు. చుట్టుపక్కల జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా చాలా మంది రోగులు వచ్చి ఇక్కడ వైద్యం చేయించుకునే వెళుంటారు. కానీ పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా హాస్పిటల్లో మాత్రం చాలా సమస్యలు ఎక్కడికక్కడ తిష్ట వేశాయని పేర్కొన్నారు. చాలా రకాల మందులను, టెస్టులను హాస్పిటల్లో బయటకు రాస్తున్నారని, అలా కాకుండా హాస్పిటల్ లోనే అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఎక్స్‌రే,ఇసిజి మిషన్‌లు తక్కువ ఉండటం వల్ల పేషెంట్లు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చిందని వారు తెలిపారు. హాస్పటల్లో రోగుల సంఖ్యకు అనుగుణంగా బెడ్లు,స్ట్రేచర్స్ ఏర్పాటు చేయాలని ఒకే బెడ్డు మీద ఇద్దరు రోగులు పడుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. చాలా వార్డుల్లో స్టాఫ్, డాక్టర్ల కొరత ఉందని వెంటనే వారిని నియమించాలని అన్నారు. హాస్పటల్‌లో సమస్యలను అధికారులు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ధర్నా అనంతరం నాయకులు హాస్పిటల్ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లుకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. సూపరింటెండెట్ స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ జిల్లా నాయకులు అబ్దుల్లా, న్యూసిటి నాయకులు విజయ్, ధను, విక్రమ్, విజయ్ శంకర్, ఇమ్రాన్, నయీమ్, శివశంకర్, వీరేశ్, ఖాజా, క్రిష్ణ, కిరణ్, ఆర్యన్, రఫీ ఐద్వా నాయకులు మాలన్ పాల్గొన్నారు.

పేరుకు శుద్ధజలం

• వడ పోత నీళ్లే మినరల్ వాటర్‌గా అమ్మకం • పరిశుభ్రత పాటించని వైనం

• ఈ నీటికే అలవాటు పడ్డ జనం • పట్టించుకోని అధికారులు



ప్రజాశక్తి - కోడుమూరు రూరల్

ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ మినరల్ వాటర్‌కు అలవాటు పడ్డారు. పుట్టగొడుగుల్లా మినరల్ వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. పూర్వకాలంలో దిగుడు, చేదుడు బావుల్లో నీటిని తోడుకొని వాడేవారు. తర్వాత కాలంలో అంతటికి ఒకే ట్యాంకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. కొత్తగా జనం మినరల్ వాటర్‌కు అలవాటు పడ్డారు. ఒకరిని చూసి ఒకరు క్యాన్లు తెప్పించుకుంటున్నారు. పేరుకే మినరల్ వాటర్ కానీ ఇందులో మినరల్స్ ఊసే ఉండదు. కోడుమూరు మండల పరిధిలో 15 వరకు వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. ఈ ప్లాంట్లలో 20 లీటర్ల నీటిని రూ.15 నుంచి రూ.20 వరకు విక్రయిస్తున్నారు. కూల్ వాటర్ అయితే రూ.50 వరకు విక్రయిస్తున్నారు. అనుమతులు లేని వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తూ అనారోగ్యాలకు కారణం అవుతున్నారు. ఒకసారి వాటర్ డెలివరీ చేసిన వాటర్ క్యాన్లను శుభ్రపరచి మరల వాటర్ నింపి పంపాలి. అలాకాకుండా రోజుల తరబడి అదే వాటర్ క్యాన్లు వాటర్‌ను నింపి వాటర్‌ను డెలివరీ చేస్తారు. ఈ మధ్యకాలంలో చేసిన ఒక సర్వేలో కేవలం కెమికల్ కలిపి వాటిని అమ్ముతున్నారని తేలింది. ఈ ఒక్క వాటర్ ప్లాంట్ కూడా కనీస టెస్టింగ్ సౌకర్యాలు లేవు. పిహెచ్, టిడిఎస్ టెస్టులు చేయడం లేదు. ట్రేడ్ లైసెన్స్ లేని వాటర్‌ను గుర్తించి చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు మామూళ్లకు కకుర్తి పడి పట్టించుకోకపోవడం వలన ప్రజలు ఆరోగ్యం మీద తీవ్రప్రభావం చూపిస్తుందన్న ఆరోపణలు వెల్లివేత్తాయి.

మోకాలు నొప్పులు: ఈ నీటిని తాగడం వలన ఎముకల చుట్టూ ఉండే క్యాల్షియం కరిగిపోయి ఎముకల బలాన్ని కోల్పోతున్నాయి. దీనివలన ఎముకలు పటుత్వం కోల్పోయి చిన్న సంఘటనలకే విరిగిపోతున్నాయి. మోకాళ్ళ నొప్పులతో జనం అల్లాడిపోతున్నారు. ఈ నీటిని తాగడం వలన కిడ్నీలో సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.

ఫిల్టర్ల మార్పు ఎప్పుడు: ప్రతి పదివేల లీటర్లకు ఒకసారి ప్లాంట్లో ఫిల్టర్ లను మార్చాలి ,అయితే దానికి విరుద్ధంగా నెలలు తరబడి మార్చకుండా అవే నీటిని సరఫరా చేస్తున్నారు. రాగి ఇత్తడి చెంబులను వాడాలి దీనివలన నీటిలోని సూక్ష్మ క్రిములు చనిపోతాయి. ప్లాస్టిక్ బాటిళ్లలో వాటర్ ప్యాకెట్లలో నీటిని ఉంచడం వలన ప్రతి24 గంటలకు రెట్టింపు సంఖ్యలో సూక్ష్మక్రిములు అధిక సంఖ్యలో పెరుగుతాయి.

వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే: మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బిఎస్‌ఐ) నిబంధనలు పాటించడంతోపాటు ఐఎస్‌ఐ సర్టిఫికెట్ తప్పనిసరిగా పొంది ఉండాలి. క్రమం తప్పకుండా కెమిస్ట్రీ టెస్టులు, మైక్రోబయాలజీ టెస్టులు నిర్వహించాలి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలి. ఎవరికైనా అంటు వ్యాధులు ఉంటే అక్కడ నీటి ద్వారా ఇతరులకు సోకే ప్రమాదం ఉంది.



కొరవడిన అధికారుల పర్యవేక్షణ

- కోడుమూరు వాసి ముక్కడయ్య

తప్పనిసరిగా అధికారుల పర్యవేక్షణ చేయాలి. నిరంతర పర్యవేక్షణతో నాణ్యతను మెరుగుపరచవచ్చు. అనుమతి లేని వారిపై చర్యలు తీసుకొని ప్రజారోగ్యాన్ని కాపాడాలి. అధికారుల నిరంతర పర్యవేక్షణ లేనందున నార్మల్ వాటర్ గా అమ్ముతున్నారు. అధికారులు స్పందించాలి.



చిన్న నులిపురుగులుంటున్నాయి

- శివుడు, కోడుమూరు

మినరల్ వాటర్‌లో చిన్న చిన్న నిలుపురుగుల మాదిరి కనిపిస్తున్నాయి. వాటర్‌ను ఫిల్టర్ సరిగా చేయడం లేదు. మినరల్ డబ్బులు పెట్టి కొన్నప్పుడు అలా ఉంటే ఎలా..?


విద్యుత్ ఉద్యోగుల ప్రదర్శన

విద్యుత్‌ను పొదుపుగా వాడండి

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ప్రదర్శనలో ఎస్‌ఇ

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక పవర్‌హౌస్ కాంపౌండ్ నుంచి కలెక్టర్ కాంప్లెక్స్ వరకు విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరు ఎం.ఉమాపతి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఇ ఉమాపతి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు విద్యుత్తును పొదుపుగా వాడి భావితరాలకు ఉపయోగపడే విధంగా జాగ్రత్తలు వహించాలన్నారు. అవసరం ఉన్నప్పుడే విద్యుత్తును వాడుకోవాలని, అవసరం లేని సమయంలో వెంటనే స్విచ్‌ఆఫ్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్క వినియోగదారుడు బాధ్యతగా విద్యుత్తును బాగా చేసేందుకు పొదుపుగా వాడాలని సూచించారు. ఎల్‌ఇడి బల్బులను ఉపయోగించాలని చెప్పారు. ఎనర్జీ కాన్సర్వేషన్ వీక్ 2024లో భాగంగా ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌ఇ ఎం.ఉమాపతి ఆధ్వర్యంలో కర్నూలు డివిజన్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎడిఇలు, ఎఇలు, జెఇలు, ఎఎఒలు, అకౌంట్స్ సిబ్బంది, సబ్‌స్టేషన్ సిబ్బంది, ఓ అండ్ ఎం సిబ్బంది పాల్గొన్నారు.

లింగనేనిదొడ్డికి రోడ్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-తుగ్గలి


మాట్లాడుతున్న జి.రామకృష్ణ

తుగ్గలి మండలం లింగ నేని దొడ్డి రోడ్డును ఏర్పాటు చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం తుగ్గలి మండల కమిటీ సమావేశంలో జి.రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని మారెళ్ళ గ్రామంలో మారెళ్ళ నుండి లింగనేని దొడ్డికి వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా ఉందన్నారు. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అక్కడ 1500 ఎకరాలు సాగుభూమి కూడా ఉందని, పోవడానికి సరిగ్గా రోడ్డు లేనందున ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం మట్టి రోడ్డు వేసి దానికి గ్రావెల్ వేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాంపల్లి గ్రామంలో డ్రైనేజీ కాలువలు మురుగునీరు మొత్తం మెయిన్ రోడ్‌లో ప్రవహిస్తుందని, దీనివల్ల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని , ఆ పనిని వెంటనే డ్రెయినేజీ నిర్మించి మురుగు నీరంతా ఊరు బయటకు పోయేలాగా చేస్తే ప్రజలను రోగాల బారి నుండి కాపాడవచ్చన్నారు. తక్షణమే ఈ రెండు పనులు చేసి ప్రజల్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు రంగరాజు, రంగస్వామి, ప్రతాపు, నాగరాజు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై పోరాటం

పత్తికొండ సిపిఎం మండల మహాసభలో డి.గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-పత్తికొండ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పిలుపునిచ్చారు. సోమవారం పత్తికొండ పట్టణంలోని సీతారాం ఏచూరి ప్రాంగణంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గోపాల్, సురేంద్ర అధ్యక్షతన సిపిఎం పత్తికొండ మండల మూడో మహాసభ నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ పాల్గొన్నారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం పోరాటాల ద్వారా అనేకమంది మరణించిన నాయకులను గుర్తు చేసుకొని మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. పత్తికొండలో నెలకొన్న సమస్యలపై ప్రజలు ఏకం కావాలని అన్నారు. పత్తికొండలో రోడ్డు విస్తరణ పనులు, టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ, పాలిటెక్నిక్ కాలేజ్, ఐటిఐ, హంద్రీనీవా గ్రామీణ ప్రాంతాల దగ్గర తూము ఏర్పాటు, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న గౌస్ దేశాయి

పత్తికొండ సిపిఎం నూతన కమిటీ ఎన్నిక

సిపిఎం మండల కమిటీ సభ్యులుగా 9 మందిని ఎన్నుకున్నారు



సిపిఎం మండల కార్యదర్శిగా వెంకటేశ్వర్ రెడ్డిను ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా రంగారెడ్డి ,సిద్దయ్యగౌడ్, దస్తగిరి , పెద్దహుల్తి సురేంద్ర, రామాంజనేయులు, రవికుమార్, గంగన్న, గోపాల్‌ను ఎన్నుకున్నారు.

నిర్దేశిత సమయంలో సమస్యలు పరిష్కారం

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతులు వెల్లువ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే సమస్యలను తప్పనిసరిగా నిర్దేశిత సమయం లోపు సమయంలో పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక లో 13 వినతులను కమిషనర్ స్వీకరించారు. చట్టపరిధిలోకి సమస్య లన్నింటినీ పరిష్కరిస్తామని అర్జీదారులకు హామీనిచ్చారు. అదనపు కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ, మేనేజర్ఎన్.చిన్న రాముడు, ఆరోగ్యధికారిడాక్టర్ కె.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఇ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్‌ఒ జునైద్, ఎంఇ సత్యనారాయణ, టిపిఆర్‌ఒ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ రవీంద్రబాబు

భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

46వ వార్డు కార్పొరేటర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

లేఅవుట్లలో నకిలీ పట్టాలు సృష్టించి మోసాలకు పాల్పడుతున్న భూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ 46వవార్డు కార్పొరేటర్ నగరూరు శ్రీనివాసరావు కోరారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్‌ను కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులో పాత లేఅవుట్‌లలో ఖాళీ ప్లాట్‌లను గుర్తించి డూప్లికేట్ పట్టా పొంది, ఆపై పన్ను అసెస్‌మెంట్ నెంబరును పొంది, ఆ తర్వాత ఈ ట్యాక్స్ అసెస్‌మెంట్‌ను ఉపయోగించి ప్లాట్‌ను రిజిష్టర్ చేయించుకుంటున్న పెద్ద మోసం కర్నూలులో జరుగుతోందన్నారు. అందుకు తనకు జరిగిన మోసమే ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. తన తండ్రి దివంగత ఎన్ సుబ్రమణ్యం చాలా సంవత్సరాల క్రితం కర్నూలు మండలంలోని మునగాలపాడులో శ్రీ ప్రియా నగర్ పేరుతో ఎల్‌పి నెం: 22/99/ఎటిపితో లేఅవుట్ వేశారన్నారు. అందులో చాలా ప్లాట్లను అతను విక్రయించి రిజిష్టర్ కూడా చేశారన్నారు. విక్రయించబడని కొన్ని ప్లాట్లు తన తండ్రి పేరుతోనే ఉన్నాయని తెలిపారు. అతను 1 మే 2014న మరణించాడని తెలిపారు. ఆ తర్వాత ఈ ప్లాట్‌కు చట్టబద్ధమైన వారసులుగా, అనుభవస్తులుగా తామే ఉన్నామన్నారు. కర్నూలు మండలం, మునగలపాడు గ్రామంలో సర్వే నెం: 163 లోని ప్లాట్ నెం: 22, తూర్పు భాగం, ఎల్‌పి నెం: 23/99/ఎటిపిలో బోయ గిడ్డయ్యకర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో అసెస్‌మెంట్ కోసం నకిలీ పట్టా(పట్టా నంబర్:ఆర్‌ఒసి/364/2009 సెప్టెంబర్ 9న సృష్టించాడని తెలిపారు. దీన్ని ఆధారం చేసుకుని ఎలాంటి ఇంటి నిర్మాణం లేకుండానే అసెస్‌మెంట్ నెంబర్‌ను మున్సిపల్ అధికారుల సహకారంతో చేయించుకున్నాడన్నారు. ఈ అసెస్‌మెంట్ నెంబర్ ద్వారా కర్నూలుఎస్‌ఆర్‌ఒలో 26145/2024 మే 20న డాక్యుమెంట్ నెం.ద్వారా అక్రమంగా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించాడన్నారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, రిజిస్ట్రార్ కార్యాలయాలలోని ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం, మోసం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇలా చాలా పత్రాలు ఉన్నాయనన్నారు. కర్నూలు మండలంలోని 102, 103సర్వే నెంబర్లలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసిందన్నారు. ఇలాంటి వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.


కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న నగరూరు శ్రీనివాసరావు



సీజనల్ హాస్టళ్లు ప్రారంభం


పిల్లలను చదువుకు దూరం చేయొద్దు : ఎంఇఒ

ప్రజాశక్తి -తుగ్గలి

వలసలు వెళ్లే కూలీల పిల్లల కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టళ్లను ఎంఇఒ రామవెంకటేశ్వర్లు ప్రారంభించారు. సోమవారం తుగ్గలి మండలం కోతికొండ, చెన్నంపల్లి, పగిడిరాయి, ఎర్రగుడి, జొన్నగిరి గ్రామాలలో మండల విద్యాశాఖ అధికారి సీజనల్ హాస్టళ్లను ప్రారంభించారు. ఎంఇఒ మాట్లాడుతూ జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిన వారి పిల్లలు చదువుకు ఏ ఒక్కరు దూరం కావద్దని అన్నారు. సీజనల్ హాస్టల్‌లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం విద్యార్థులకు ఇస్తామన్నారు. అందువల్ల ఈ అవకాశాన్ని వలస కూలీల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలను చదువుకు దూరంగా కాకుండా చూసుకోవాలని వలస కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, టిడిపి నాయకుడు ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడ్, ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విష్ణువర్ధన్ రెడ్డి అనుచరుడు ఆకస్మిక మృతి

ప్రజాశక్తి- సి బెళగల్




టిడిపి జిల్లా నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి అనుచరుడు ముడుమాల గ్రామానికి చెందిన మద్దిలేటి (48) సోమవారం ఆకస్మికంగా మతి చెందారు. రోజు మాదిరిగానే పొలానికి వెళ్లి పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. మధ్యాహ్నం వేళ ఛాతిలో నొప్పి అంటూ కుప్పకూలీ పోయాడు. కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకోని వచ్చి వైద్యులకు చూపించగా అప్పటికే మతి చెందినట్లు తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఆయన విష్ణువర్ధన్ రెడ్డికి ముఖ్య అనుచరుడుగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించే వారు. కుటుంబంలో కూడ ఆయన ఆకస్మిక మరణం చెందడం పలువురు జీర్ణించుకోలేక పోతున్నారు. ఆయనకు భార్య ఏసుమణి, ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు.

ఆ అధికారి రూటే.. సపరేటు..!

- కార్యాలయానికి వచ్చే వారి పట్ల నిర్లక్ష్యం
- గ్రామాల వైపు కన్నెత్తి చూడని వైనం

ప్రజాశక్తి - ఆస్పరి

పంచాయతీల నిర్వహణ పట్ల అంకితభావంతో పని చేయాల్సిన ఐఆర్‌డి విజయభాను గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి ఆస్పరి మండలంలో నెలకొంది. గ్రామ పంచాయతీల నిర్వహణను గాలికి వదిలేసి గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు పనితీరు పరిశీలించకుండా ఎప్పుడూ ఎంపిడిఓ కార్యాలయంలో కుర్చీకే 'ఫెవికల్' వేసుకుని కూర్చున్నట్లు.. మొబైల్ ఫోన్ చూసుకుంటూ ఉంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల నుంచి ప్రజలు ఏమైనా సమస్యలను ఆమె దృష్టికి తెస్తే 'ఇక్కడికి నేను కొత్తగా వచ్చాను'ని సమాధానం దాటి వేస్తున్నారు. ఏదైనా గట్టిగా అడిగితే ఎంపిడిఓను అడగాలని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. విలేకరులు కూడా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్తే అసలు పట్టించుకోరు. కార్యాలయానికి ఉదయం 11 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటలకే వెళ్లిపోతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పింఛన్ల పంపిణీలో కూడా ఏ గ్రామానికి వెళ్లరు. ఈ విషయంపై ఎంపిడిఓను వివరణ కోరగా ఐఆర్‌డితో మాట్లాడతామని తెలిపారు.


ఖాళీగా దర్శనమిస్తున్న ఐఆర్‌డి కుర్చీ

ప్రజాశక్తి విలేకరికి పితృ వియోగం

ప్రజాశక్తి - ఆలూరు

దేవనకొండ ప్రజాశక్తి విలేకరి ఖాసీంకు పితృ వియోగం కలిగింది. గత కొన్నిరోజులుగా అనారోగ్యం బారిన పడిన టైలర్ ఖాసీం (79) ఆదివారం తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. సోమవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతి పట్ల టిడిపి నాయకులు ఉద్దీరప్ప, రామారావు యాదవ్, రాజశేఖర్ గౌడ్, ఎంపిటిసి తపాల శ్రీను, ఎస్ఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ రఘునాథ్, విద్యానికేతన్ కరస్పాండెంట్ ముజీ, నజీర్, వామపక్ష నాయకులు యూనుస్, ఆశోక్, నరసారావు, బందయలు, శ్రేయోభిలాషులు, ప్రజాశక్తి మేనేజర్ నరసింహ, డెస్క్ ఇన్‌ఛార్జ్ చంద్రయ్య, స్టాఫర్ వినోద్ కుమార్, డివిజన్ ఇన్‌ఛార్జ్ చంద్రశేఖర్, తోటి జర్నలిస్టులు ప్రగాఢ సంతాపం తెలిపారు.


టైలర్ ఖాసీం (ఫైల్)

మినీ గోకులం షెడ్ల నిర్మాణాలు వేగవంతం

- ఎంపిడిఓ అల్లా బకాష్

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలో తొలివిడతగా మంజూరయిన మినీ గోకులం షెడ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని ఉపాధి హామీ సిబ్బందికి ఎంపిడిఓ అల్లా బకాష్ సూచించారు. సోమవారం మండల కార్యాలయంలో ఏపిఓ జబీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండో విడత వచ్చిన షెడ్లను నిర్మించుకునే వారి జాబితా వచ్చేలోపు మొదటి విడతగా వచ్చిన షెడ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులతో మాట్లాడి ఎంత త్వరగా పూర్తి చేసుకుంటే అంత త్వరగా బిల్లులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడా పనులు వెళ్లకుండా ఉపాధి హామీ పనులకు ఎక్కువ శాతం పోయేలా ప్రజలకు, మహిళలకు గ్రామ సభల ద్వారా వివరించాలని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ అల్లా బకాష్

రైతులకు అందుబాటులో ఉండాలి

- ఎమ్మెల్యే పార్థసారథి

ప్రజాశక్తి - ఆదోని

సాగునీటి సంఘాల ఎన్నికల్లో గెలుపొందిన కార్యవర్గం రైతులకు అందుబాటులో ఉండి పంటలకు నీరు చేరేలా శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు తెలిపారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో గెలుపొందిన చైర్మన్లు, వైస్ చైర్మన్లు సోమవారం వారిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులకు అవసరమైన సేవలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నీటి వినియోగదారుల సంఘం తరఫున ఎన్నికైన వారు ప్రభుత్వం అమలు చేసే వ్యవసాయ ఆధారిత పథకాలు రైతులకు చేరేలా చూడాలని తెలిపారు. చెరువులు, ఎల్ఎల్‌సి ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర కురుబ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ మల్లప్ప, టిడిపి సీనియర్ నాయకులు గుడిసె ఆది కృష్ణమ్మ, నాయకులు కునిగిరి నీలకంఠ, నాగరాజు గౌడ్, ఉపేంద్ర కుమార్, నీటి సంఘాల చైర్మన్ బసాపురం రామస్వామి ఉన్నారు.


ఎమ్మెల్యేను కలిసిన చైర్మన్లు

తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ
- సిపిఎం 7వ మండల మహాసభ

ప్రజాశక్తి - కౌతాళం

జిల్లాలోని పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఎరిగేరి గ్రామంలో సిపిఎం 7వ మండల మహాసభ నిర్వహించారు. జె.వీరేష్ అధ్యక్షత వహించారు. రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు. రాధాకృష్ణ మహాసభ ప్రారంభ ఉపన్యాసం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు విస్మరిస్తూ, సొంత అజెండాతో ముందుకు పోతున్నాయని మండిపడ్డారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కులాలు, మతాలు, దేవుళ్ల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు మాట్లాడారు. కౌతాళం మండలంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నా స్థానిక నాయకులు పట్టించుకోవడం లేదని తెలిపారు. మండలంలోని తాగు, సాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రతిఏటా వరదల సందర్భంగా 70 నుంచి 100 టిఎంసిల నీరు తుంగభద్ర నది నుంచి వృథాగా సముద్రం పాలవుతోందని తెలిపారు. ఆ నీటిని సద్వినియోగం చేసుకుంటే జిల్లా పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని చెప్పారు. తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే, జిల్లాలో అక్కడక్కడ ఐదు నుంచి పది టిఎంసిల నిల్వ చేసుకొని వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయవచ్చని రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ సుబ్బారాయుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు కె.మల్లయ్య, నాయకులు ఈరన్న, రామలింగ, వీరేష్, నాగరాజు, చిన్న మారయ్య, వీరయ్య స్వామి పాల్గొన్నారు.


మహాసభలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

ఆకుకూరలు, కూరగాయలతో ఆరోగ్యం

- ఐఆర్‌డి బాలన్న

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రస్తుత కాలంలో వయస్సుతో నిమిత్తం లేకుండా బీపీ, షుగర్ వస్తున్నాయని, ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలను తీసుకుంటే ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఐఆర్‌డి బాలన్న, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అధికారులు రంగయ్య, రాజశేఖర్ తెలిపారు. సోమవారం మండల కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఆకుకూరలు, కూరగాయలతో కూడిన స్టాళ్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి సోమవారం స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఎక్కువగా ఆకుకూరలను తీసుకోవడం ద్వారా రక్తహీనతను జయించవచ్చని చెప్పారు. ప్రకృతి ఎరువుల ద్వారానే ఈ ఆకుకూరలు, కూరగాయలను సాగు చేసినట్లు తెలిపారు. స్వామి, లక్ష్మి, రూన్నీ పాల్గొన్నారు.


స్టాళ్లను పరిశీలిస్తున్న ఐఆర్‌డి బాలన్న, ప్రకృతి వ్యవసాయ అధికారులు

ఆటోను ఢీకొన్న ఇసుక ట్రాక్టర్

- ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి - నందవరం

నందవరం నుంచి నాగలదిన్నె రహదారి సోమవారం రోడ్డు ప్రమాదంతో రక్తసిక్తంగా మారింది. బతుకుదెరువు కోసం ఆటోలో కూలీలు వెళ్తుండగా ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి.

కూలి పనుల కోసం నందవరం నుంచి నాగలదిన్నెకు వెళ్లే మార్గంలో ఉన్న పొలానికి ఆటోలో నందవరం ఎస్సీ కాలనీవాసులు బయల్దేరారు. ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా వచ్చి ఆటోను ఢీ కొట్టారు. ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్ డ్రైవర్ ప్రమాదానికి గురై అక్కడ చిందరవందరగా పడి ఉన్న కూలీలను సైతం లెక్కచేయకుండా, ఇసుక ట్రాక్టర్‌ను అక్కడే వదిలి పరారయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో సధేష్ అనే వ్యక్తి చెయ్యి పూర్తిగా తెగిపోయింది. మెరుగైన చికిత్స నిమిత్తం అతన్ని అంబులెన్సులో కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని డాక్టర్లు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎస్.రాజు, దినకర్, ఏసన్న, బి.రాజేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ నలుగురినీ మెరుగైన చికిత్స కోసం ఆటోలో ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వ్యక్తుల కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

మృత్యువులా వచ్చిన ఇసుక ట్రాక్టర్

- ఆక్రోశం, నందవరం

పొట్టకూటి కోసం కూలి పని మీద పొలానికి ఆటోలో బయల్దేరాం. అందరం కలిసి మెలిసి మాట్లాడుతూ సంతోషంగా వెళ్తుండగా అతివేగంగా ఇసుక ట్రాక్టర్ మృత్యువులా వచ్చి మా ఆటోను ఢీకొట్టింది. అదుపు తప్పి ఆటో పడిపోయింది.


క్షతగాత్రులను ఆటోలో తరలిస్తున్న స్థానికులు

వైసిపిది డూప్లికేట్ 'నాడు-నేడు'

- ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వైసిపిది డూప్లికేట్ నాడు-నేడు అని, అభివృద్ధి అంటే చేసి చూపించే కూటమి ప్రభుత్వానికి అసలైన నాడు-నేడు అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ రేఖ గౌడ్‌ల చేతులమీదుగా ఎంబి చర్చి దగ్గర నుంచి కలుగట్ల వెళ్లే రహదారిలో సిసి రోడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ మాట్లాడారు. గత ఐదేళ్ల పాలన.. కూటమి ప్రభుత్వం 6 నెలల పాలన ఎలా ఉందో స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, టిడిపి నాయకులు అల్తాఫ్, అంబేద్కర్, రంగస్వామి గౌడ్, సుందర్ రాజు, కలీముల్లా, కటారి రాజేంద్ర, కదిరికోట సాలెం పాల్గొన్నారు.

16 ఆర్‌టిసి బస్సులు తెచ్చాం

గత ప్రభుత్వం ఎమ్మిగనూరు ఆర్‌టిసి డిపోకు ఒక్క బస్సు కాదు కదా.. ఒక్క టైరు కూడా తీసుకొచ్చిన పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక 6 నెలల్లోనే నాలుగు సార్లు 16 కొత్త ఆర్‌టిసి బస్సులను తీసుకొచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. ఎమ్మిగనూరు ఆర్‌టిసి డిపోలో 4 కొత్త బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం త్వరలోనే ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆర్‌టిసి బస్టాండ్ అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పారు. ఆర్‌టిసి డిపో మేనేజర్ అమర్‌నాథ్, టిడిపి నాయకులు అల్తాఫ్, రంగస్వామి గౌడ్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రేఖ గౌడ్, బిజెపి ఇన్‌ఛార్జ్ నరసింహులు పాల్గొన్నారు.



రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ

మాజీ ఎంపిపి మృతికి పలువురి నివాళి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలో సీనియర్ రాజకీయ నేత, మాజీ ఎంపిపి బాపురం హనుమంతురెడ్డి మృతికి సోమవారం పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. బాపురం హనుమంతురెడ్డి (85) ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఈయన టిడిపి ఆవిర్భావం నుంచి మాజీ మంత్రి బీవీ.మోహన్ రెడ్డి అనుచరుడిగా, టిడిపి మండల నాయకులుగా పని చేశారు. జడ్‌పిటిసిగా, ఎంపిపిగా, పెద్దకడబూరు సింగిల్ విండో ఛైర్మన్‌గా పదవులు చేపట్టి నిస్వార్థ రాజకీయాలు చేశారు. 2009వ సంవత్సరంలో మంత్రాలయం నుంచి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డి గెలుపు కోసం కృషి చేశారు. తర్వాత బాలనాగిరెడ్డి వెంట నడిచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన వెంటే వైసిపిలో చేరారు. వైసిపిలో ప్రాధాన్యత తగ్గడంతో తన మనువడితో కలిసి 2024 ఎన్నికలకు ముందు టిడిపి నేత, పాలకుర్తి తిక్కారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. గత మూడు నెలల్లో భార్య, చిన్న కుమారుడు మృతి చెందడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై వృద్ధాప్యంతో మృతి చెందారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి, టిడిపి నాయకులు పాలకుర్తి శ్రీనివాసులు రెడ్డి, నరవ రమాకాంత రెడ్డి, మాజీ ఎంపిపి రఘురాం, శశిరేఖ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, వైసిపి నాయకులు పురుషోత్తం రెడ్డి, మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు హనుమంతురెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీవీ


నివాళులర్పిస్తున్న నాయకులు

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్ కర్నూలు.

డిస్ప్యూట్ నెంబరు : 78/2024

శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి. ..... డిస్‌పుటెంట్

వర్సెస్

R. Sasi Rekha Bai మరియు 5 ఇతరులు ..... అపోనెంట్స్

అపోనెంట్స్ 1కి నోటీసులు

1. M. Singotam, S/o. M. Narasimhudu, Thippayapalli (V), Orvakal (M), School Asst. Z.P.H. School, Kalvgotla (V), Veldurthy (mdl), Kurnool Dist.

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 10,97,998-00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 వ అపోనెంట్స్ అయిన మీరు 10-01-2025 వ తేది రూజున ఉదయం 11-00 గంటలకు మీరుకానీ మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కాసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా : 10-01-2025

బై అర్డర్ ఆఫ్ డిప్యూటి రిజిస్టర్
ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్ కర్నూలు.

డిస్ప్యూట్ నెంబరు : 70/2024

శ్రీరామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు బ్రాంచి. ..... డిస్‌పుటెంట్

వర్సెస్

V. Anuradha మరియు 4 ఇతరులు ..... అపోనెంట్స్

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి నోటీసులు

1. V. Anuradha, W/o. V. Nagaraju, H.No. 4-67, Chinthala Peta, Amadaguntla (V), Kodumuru (Mdl), Kurnool Dist.
2. D. Venkateswarlu, S/o. D. Bala Dasari, H.No. 17-135 A3, Park Road, N/R Ntr Shadi Khana, Nandyala. S.G. Teacher, M.E.O. Office, Bandi Atmakur, Kurnool (Dt.)
3. V. Nagaraju, S/o. V. Subbanna, D.No. 4-67, Chinthala Peta, Amadaguntla (V), Kodumuru (Mdl), Kurnool Dist.

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ. 1,23,719-00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 1 నుండి 3వ అపోనెంట్స్ అయిన మీరు 10-01-2025 వ తేది రూజున ఉదయం 11-00 గంటలకు మీరుకానీ మీ తరపు న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కాసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా : 10-01-2025

బై అర్డర్ ఆఫ్ డిప్యూటి రిజిస్టర్
ఆఫ్ చిట్స్/అర్బిట్రేటర్, కర్నూలు.

'నేడు ఓపెన్ ఫోరం ప్రజా వేదిక'

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం ప్రజా వేదిక ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ మణిమంజరి, ఎపిఓ మహ్మద్ బాష తెలిపారు. సోమవారం వారు మాట్లాడారు. ఉపాధి హామీ చట్టం కింద 2023-24 సంవత్సరంలో చేపట్టిన పనులకు సంబంధించి గత కొన్ని రోజులుగా సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సోషల్ ఆడిట్‌లో గుర్తించిన అంశాలపై మంగళవారం నిర్వహించే ప్రజావేదిక ఓపెన్ ఫోరం కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో చర్చించనున్నట్లు చెప్పారు. అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

'శిక్షణ తరగతులకు హాజరు కావాలి'

ప్రజాశక్తి - కౌతాళం

స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో రెండో విడత కింద నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఎంపిడిఓ సుబ్బరాజు కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానిక సమీకృత అభివృద్ధి లక్ష్యాల కోసం ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. రెండో బ్యాచ్ కింద సూచించిన గ్రామ సచివాలయాల పరిధిలోని అధికారులందరూ రెండు రోజుల శిక్షణ తరగతులకు హాజరుకావాలని పేర్కొన్నారు.

20 నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ

- స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి ఆనంద్ రాజ్‌కుమార్

ప్రజాశక్తి - ఆలూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఈనెల 20 నుంచి ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నట్లు ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి ఎల్.ఆనంద్ రాజ్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామాదేవి తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 20 నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన యువత ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. ఇందులో కేవలం 30 సీట్లు మాత్రమే ఉన్నందున శిక్షణకు ఆసక్తి కలిగిన యువత ఈనెల 18న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. వివరాలకు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ పద్మశాలి ఈరేష్ ఫోన్ నెంబర్ 9010003132ను సంప్రదించాలని సూచించారు.

కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని

- న్యాయం చేయాలంటూ సీనియర్ సిటిజన్ వినతి

ప్రజాశక్తి - ఆదోని

తాను కష్టపడి సంపాదించిన ఆస్తిని అడ్డదారుల్లో కొట్టేయాలన్న దురుద్దేశంతో తన ప్రాణాలకే హాని కలిగేలా కుటుంబ సభ్యులు కుట్ర పన్నుతున్నారని, న్యాయం చేయాలని సీనియర్ సిటిజన్ స్వామినాథన్ వాపోయారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు న్యాయవాది చంద్రయ్యతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో క్లాస్-1 కాంట్రాక్టర్‌గా పని చేశానని, కొంత ఆస్తిని కూడా కూడబెట్టానని తెలిపారు. పట్టణంలోని ఎస్‌కెడి కాలనీ 7వ రోడ్డులో నివాసం ఉంటున్నానని చెప్పారు. తనకు భార్య సరోజమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. చిన్న కుమారుడు రమేష్ సన్నిలా ఎంటెక్ చదివారని, అతను కోరుకున్న కోయంబత్తూర్ అమ్మాయి కల్పనతో 16 ఏళ్ల క్రితం వివాహం చేశామని చెప్పారు. ఉద్యోగం చేయాలని ఒత్తిడి చేయడంతో భార్యతో సహా కుమారుడు రమేష్ సన్నిలా కోయంబత్తూర్‌లోనే ఉంటున్నారని తెలిపారు. అక్కడ కూడా పని చేయకుండా ఖాళీగానే ఉన్నారన్నారు. కోడలు కల్పన ఆమె తండ్రి గాంధీ కలిసి కోయంబత్తూరు పోలీసు స్టేషన్‌లో తనపై వేధింపులు, పరువు నష్టం దావా కేసు పెట్టారన్నారు. అక్కడి పోలీసుల ద్వారా తనకు వారెంట్ కూడా ఇప్పించారన్నారు. ఈ నేపథ్యంలో తన భార్య సరోజమ్మ, చిన్న కుమారుడు రమేష్ సన్నిలాతో కుమ్మక్కై ఆస్తి ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. 2020లోనే తనపై విష ప్రయోగం చేశారని, అపస్మారక స్థితిలో ఉన్న తనను పెద్ద కుమారుడు రవికుమార్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్సలు చేయించారని చెప్పారు. అనుకూలంగా ఉన్నారన్న కారణంగా రవికుమార్‌పై కూడా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తన కష్టార్జితంగా సంపాదించిన ఆస్తిని గిఫ్ట్ రూపంలో తన భార్య సరోజమ్మ పేరుతో కొంత ఆస్తిని ఇచ్చామన్నారు. ఆ ఆస్తిని కొట్టేయాలన్న కుట్ర చేస్తున్నారని వాపోయారు. 84 ఏళ్ల వయస్సు ఉన్న తన ఆలనపాలన చూసేవారు లేరని తెలిపారు. రెండో కుమారుడు రమేష్ సన్నిలా, కోడలు కల్పనపై చర్యలు తీసుకొని గిఫ్ట్ రూపంలో పొందిన ఆస్తి డాక్యుమెంట్లను రద్దు పరచి తనకు న్యాయం చేయాలని కోరారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007 సెక్షన్ 23 ప్రకారం గిఫ్ట్ రూపంలో ఇచ్చిన డాక్యుమెంట్ రద్దు పరచాలని తెలిపారు. విచారించి న్యాయం జరిగేలా చూస్తామని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హామీ ఇచ్చారు.


న్యాయవాదితో కలిసి వినతిపత్రం ఇస్తున్న స్వామినాథన్

'మున్సిపల్' ఆందోళన తీవ్రతరం

- ఇంజినీరింగ్ వర్కర్స్ భారీ ర్యాలీ - సిఐటియు మద్దతు

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ ఆందోళన తీవ్రతరమైంది. పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. ఈ నిరసనకు సిఐటియు మద్దతు తెలిపింది. సోమవారం ఆదోని మున్సిపల్ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, అసోసియేషన్ ప్రెసిడెంట్ పీరు సాహెబ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమన్న మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని ఎనిమిది రోజులుగా నిరసనలు చేసినా ప్రభుత్వం స్పందించకపోవడం సమంజసం కాదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు వేతనం నెలకు రూ.28 వేలకు పెంచాలని, అందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చాలా సంవత్సరాల నుంచి చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నారని తెలిపారు. 10-20 సంవత్సరాల నుంచి పని చేస్తున్న వారికి ప్రమోషన్లు కల్పించాలని, ఇంజినీరింగ్ కార్మికులు చనిపోతే వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇవ్వకుండా కోత విధించిందని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వమైన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరారు. ఇంజినీరింగ్ సెక్షన్‌లో వాటర్, ఎలక్ట్రికల్, ఎన్ఎంఆర్ తదితర వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతి పత్రం అందజేశారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు తిప్పన, యూనియన్ నాయకులు కృష్ణమూర్తి, కైలాస్, బాష, దేవేంద్ర, శివ, కర్రెప్ప, మహ్మద్, వెంకటేశులు, ఈరన్న, రామాంజనేయులు, మహేష్ ఉన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్

టిడిపి కార్యకర్త మృతి

- పలువురు టిడిపి నాయకుల నివాళి

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల టిడిపి మైనార్టీ కార్యకర్త, ఉర్దూ పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బగిలి ఖాజా (40) అకస్మాత్తుగా అస్వస్థతకు గురై సోమవారం మృతి చెందారు. బగిలి ఖాజాకు భార్యతో పాటు నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన గత కొద్ది సంవత్సరాలుగా టిడిపి మైనారిటీ కార్యకర్తగా క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. మృతి వార్త తెలిసిన వెంటనే టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయన ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు.



విష విత్తనాలు తిని

రెండు పశువులు మృతి

ప్రజాశక్తి - ఆస్పరి

జుట్ విష విత్తనాలు తిని రెండు పశువులు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మండలంలోని చిన్నహోతూరు గ్రామానికి చెందిన బాధిత రైతు శ్రీను తన పొలంలో కంది కోతకు మిషన్‌ను తీసుకెళ్లారు. కంది కోత కోసిన పొట్టును గేదె, ఆవుకు వేశారు. అది తిన్న ఆ రెండు పశువులు ఆదివారం అస్వస్థతకు గురికాగా పశువైద్యులకు తెలిపారు. ఆయన చూడగా జుట్ విత్తనాలు ప్రమాదకరమని, పశువుల పట్ల జాగ్రత్త వహించాలని రైతులకు సూచించారు. సోమవారం తెల్లారుజామున పశువులు మృతి చెందాయని రైతు తెలిపారు. మరో రెండు చిన్న దూడలు కూడా అస్వస్థతకు గురయ్యాయని చెప్పారు. దాదాపు రూ.80 వేల నష్టం వాటిల్లిందని వాపోయారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.


మృతి చెందిన పశువులు

IN THE COURT OF THE FIRST ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT BALLARI.
I.C. 9/2020.

Between:
Mabu sab and another. ...Petitioners.
AND
K.Sudhakar and 191 others. ...Respondents

Notice to respondents:

R 36. N. Anginaiah S/o Nagaradana Rangaiah, aged about 47 years,
R 53. Jubja Hanumanna S/o J. Ramanjinappa, aged about 55 years,
R 56. K. Rangamma D/o Laskhmukka, aged about 54 years,
R. 69. Badeppa S/o not known, aged about 59 years,
R 81. K. Suresh S/o Peddayerriswamy, aged about 45 years,
R 84. Jonnagiri Thippaiah S/o J. Erranna, aged about 54 years,
R 86. K. Eswari W/o K. Thippanna, aged about 45 years,
R95. Hanumnatha Reddy S/o Not Known, aged about 54 years, all are resident of Vidapanakal Mandalam, Uravakonda, Ananthapur District, Andhra Pradesh, 515870.
R 91. M. Balaramappa S/o Chinna yerrappa, aged about 53 years,
R 92 M. Satesh Babu S/o M. Balaramappa, aged about 55 years D.NO. 4/196, Ward No. 31, 3rd Line, Near watertank, Vidyanagar, Ballari. 9845487390.(both are residing in the same address)
R 93. R. Ravi Kiran S/o Veeraprasad, aged about 49 years, R/o H.No. 210, M.V. Nagar, 6th left side, Kappagal road, Road, 9591111249.
R 94. Srikanth S/o Not Known, aged about 49 years, R/o 166/c Lakshmi dadan Ragavendra Colony, 2nd stage, 2nd cross, Ballari 9632710605.
R 97. Kristappa S/o Bugganna, aged about 54 years, R/o 33nd ward, Devi Nagar, Ballari. Ballari District 583103.
R 98. Vasa Srinivas S/o Not Known, aged about 49 years R/o LIG 200, Netaji Nagar, KHB Colony, Ballari. 583103.
R 99. Surendrashet S/o not Known, aged about 48 years, C/o Mahaveer traders, APMC Yard, Ballari, Ballari District. 583101.
R 100. R. Silar Basha S/o Not Know, aged about, 51 years, C/o Balanjaneya Traders, APMC Yard, Ballari, Ballari District. 583101. 9448165057.
R 101. B. Durga Prasad S/o Not known, aged about 48 years, R/o Plot No. 86, Sai Colony, Honnalli Road, Guggarahatti, Ballari District, 9901654735.
R103. S.R.K. Khaja S/o not Known, aged about 48 years, C/o S.R.K. Gunny merchant, APMC Yard, Ballari, Ballari District. 583101. 9449773139. R104. Shankar Rao S/o not know, aged about 49 years C/o Thirumala Enterprises APMC Yard, Ballari, Ballari District. 583101. 9845748657.
R 105. P. Manoj Kumar S/o Shanthananda, aged about 48 years C/o Manoj Enterprises APMC Yard, Ballari, Ballari District. 583101. 9845099361.
R 130. Jayaram /o Beemareddy, aged about 50 years, Gonal Village, Ballari Ty and district.
R 131. Guntur Arijineya 57o Not known, aged about 49 years Ro Thirumala camp, Sankara Banda, Ballari. Baliari District
R 141. Janpal / H. Basappe aged about 4 years,
R 144. Santri W/o Nallanna C/o Post Muriyappa, aged about 43 years, H149. Megnanath Reddy 8/0 Appana Gouda, aged about 54 years R/o
R 150. Kummari lakushamatina 15/o Anjiuys, aged about 48 years, R/0
R 151. N. Shivamma W R152 a Late Shivayya Gouda aged about B. Chulesh 8/o Rogi Yerrjuwamy aged about 40 51 years, Ro #183. M. Mallikarjuna Tailer S/o Rudranna M. aged about 48 years, R/o
R 154. Bullars Rami Reddy 18/0 Umapathi, aged about 58 years, R/o R155 Jambanna Gowda. N. B/o Pomparina N. aged about 56 years, R/o
R 156. A. Rami Reddy 8/o Linga Reddy aged about 54 years. Rio
R 157. A Hanumantha Reddy S/o Kesava Reddy aged about 54 years,
R 158. Omkar Reddy S/o Pumpa Reddy, aged about 37 years, R/0
R I60. Lokesh S/o Revarma aged about 48 years, R/o
R 161. Rayampalli Chinna obalesh S/o Anjaneya, aged about 61 years,
R 162. Parvathamma Rayanipalli W/o Anjaneya, aged about 50 years, R/o
R163. K. Ramanjini S/o Chikka Anjineya aged about 51 years, R/o
R164. Appana Gonata S/ Sannadoddan Gouda aged about 52 years, R/o
R 165. B. Ranunna S/o Sarni Nagappa, aged about 50 years, R/o
R 166. Pedda Obalesh S/0 Revanma aged aged about 48 years, R/o
R 167. Chittekka D/o Ragi yerriswamy. Baged about 52 years, R/ R166. Chimna obalesh S/o Resanna, aged about 48 years, R/o
R 169. M .Malli S/o Salde Thipperudra aged about 47 years, R/o
R 170. P. Pampanna Hagari S/o Yerreppa aged about 58 ytars,
R 171. P. Kamal Sah Dastagirisab, aged about 57 yeara, R/o
R 172. Angadi Manjuswamy. S/o gungamma aged about 54 years, R/o
R 173. Barnjiga Neelamma W/o N. Thiperudrappa, aged about 52 years,
R 174. C.Nagaraj S/o Sanna doddan Gouda, aged about 52 years,
R/o R175. Aswatha Reddy S/o Late H.Thimma Reddy, aged about 53 years, R/o
R 176. B.G. Umapathi S/o Pennayyu aged about 50 years, R/o all are resident Joladrusi village, Ballari Tq and District.
R 177. S.Thimma Raju S/o Yerriswamy, aged about 52 years
R 184. P Sarmas S/o Hussain sab 45 years,
R 185. J. Hanumanna S/o J. Chinna Palturaiah, 44 yeurs,
R 186. Dega Yerriswamy S/o Dega Thippanna, 40 years,
R 187. C. Yerriswamy S/o Not known, 45 years,
R 188. Girappa S/o Not known, 50 years,
R 189. Vadde Gangamma. W/o Vadde Rudranna, 45 years,
R 190. K.Badesab S/o K. Eranna 51 years,
R 191. Hampi Erramma W/o H. Chinna Reddy, 45 years, all are resident of V. Kothakata, Vidapanakal Mandalam, Urawakonda, Kothakota, Ananthapur, Andhra Pradesh, 515870 R:32. B Ramasubba Keddy S/o
R 133. B Gowthami W/o Nagireddy, aged about bout 52 years, Ramasubbareddy, aged about 46 years R/o D.No. 15/673/1, Buggaiah Colony, Tadipatri, Ananthapur District. Andhra Pradesh.
R 134. R.Yogreeswarareddy S/o A. Ananda Reddy, aged about 56 years. Breedava gatza Post and village lagri Bommanal District, Andhra Pradesh. 9849910977, Mandalay, Ananthapur
R 135. P. Anil Kumar Reddy SA/o P. Nalla Reddy, aged about 48 years R/ 2/35A Bollanagddam (post). Bommanahal Mandalay, Ananthapur District, Andhra Pradesh.
R 138. D. Bheema Reddy S/o D. Nemareddy, aged about 57 years, R/o
R 139. D. Vemareddy S/o D. Linga Reddy, aged about 45 years R/o
R 140. Dyasanur Pradeep S/o D. Vemareddy, aged about 67 years, all are R/O.C Colony. V. Kothakot, Vidapanakal Mandalam, Uravakonda, Ananthapur District, Andhra Pradesh.

Whereas the above named petitioners have instituted an Insolvency case against respondents. You are here by summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the case, or who shall be accompanied by some person able to answers all such questions in this court in person or by a pleader duly instructed on the 06.01.2025 At 11.00 A.m. in the Morning to show cause against the application, You must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to rely in support of your defense, failing which the said application will be heard and determined exparte. Take notice that, in default of your appearance on the day before mentioned the case will be heard and determined in your absence.

Given under my hand and seal of the Honourable court on this day of //16.12.2024.
Place: Ballari.
Date: //16.12.2024.

By order of the court.
CHIEF MINISTRIAL OFFICER.
PDJ court at Ballari.

T. Sreenivas Reddy,
T. Varalakshmi,
Advocates, Ballari.